www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

గురువారం 23-07- 2026
సంపుటి : 2 సంచిక : 87
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 06
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## నల్ల దుస్తులతో కాంగ్రెస్ ఎంపిలు

**న్యూఢిల్లీ22:** బుధవారం నాడు కాంగ్రెస్ ఎంపిలు నల్ల దుస్తులతో పార్లమెంట్కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్కు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీలు నిరసనకు దిగారు. పార్లమెంట్ ఉభయ సభల్లో విద్యార్థుల సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

# మోడీ క్షమాపణ చెప్పాలి...!

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే నీటి పేపర్లులీక్ ● రూ. కోట్లు గడించిన బీజేపీ నేతలు**
**విద్యార్థుల జీవితాలతో చెలగాటందుర్మార్గం● కొడంగల్ కాంగ్రెస్ పార్టీర్యాలీ..**
**ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి**



**జననినాదం,వికారాబాద్ జిల్లా 22:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్ లోనే నీట్ ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆరోపించారు. ఆయా రాష్ట్రాలలో బిజేపీ నేతలు రూ. కోట్లకు నీట్ పేపర్ను అమ్ముకున్నారని విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ను లీక్ చేసి దేశవ్యాప్తంగా లక్షలాది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా ను డిమాండ్ చేస్తూ రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు దేశ




రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపారని గుర్తుచేశారు. విద్యార్థుల చలో పార్లమెంట్పై కేంద్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి విద్యార్థుల చేతులు విరగొట్టిందని..తలలు

2వ పేజీలో...



## విద్యార్థుల కలలు ఛిద్రమయ్యాయి

2వ పేజీలో...

**విద్యార్థులపై లాఠీ చార్జ్ అమానుషం... మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్22:** దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల కలలు ఛిద్రమయ్యాయి. వారి భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసు బలగాలను ప్రయోగించడం అత్యంత దురదృష్టకరం. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి , కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో విద్యార్థులు, యువజన సంఘాలు చేపట్టిన నిరసనలకు మద్దతుగా నిలిచిన లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎంపీ ప్రియాంక గాంధీ, విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అయన అన్నారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ యు విద్యార్థులకు గాయాలయ్యేవిధంగా.. రక్తసిక్తమైన అరెస్టు తీరుపై నిరసినగా ఈ రోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో లోక్ భవన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర ఉన్నమాజీ ప్రధాని ఇందిరా గాంధీ



## 7 వేల మెగావాట్ల 'ఎల్ నినో'
# షాక్ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ
## రాష్ట్రంలో పవర్ కట్ అనేదే లేదు

2వ పేజీలో...

**హనుమకొండ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన 16,500 మెగావాట్ల పీక్ డిమాండ్**
**2 వేల మెగావాట్ల జల విద్యుత్ నిలిచినా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా**
**దేశంలోనే తొలిసారిగా 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్', 1912 హెల్ప్లైన్కు కృత్రిమ మేధ (ఎఐ)**
**అప్పుల రీస్ట్రక్చరింగ్తో డిస్కంలను నంబర్-1గా తీర్చిదిద్దే ప్రణాళికలు**
**ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష**



## వీరభద్రస్వామి ఆలయంలో
# మంత్రి పొన్నం వరుణ యాగం

**కొత్తకొండ22:** రాష్ట్రం లో సమృద్ధి వర్షాలు కురవాలని కొత్తకొండ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వరుణ యాగం , యజ్ఞ యాగాలు నిర్వహించారు.ఎల్ నినో పోయి రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి ,పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారికి 108 కలషాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ లు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్రస్వామి మహిమ గల దేవుడు.. ఈ ప్రాంత ప్రజలకు విశ్వాసం కలిగిన భగవంతుడు.. ఇక్కడ వరుణయగం చేయడం వల్ల ఈ ప్రాంతమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారికి 108 కలశలతో అభిషేకాలు చేయడం జరిగింది. స్వామి వారికి యజ్ఞ యాగాలు చేయడం జరిగింది.. ఎల్ నినో పరిస్థితుల్లో వర్షాలు పడవని శాస్త్రవేత్తలు



## మక్తల్-నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు
# భూ సేకరణ విషయంలో పనులు జాప్యం జరగొద్దు
## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**కొడంగల్22:** మక్తల్-నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు భూ సేకరణ విషయంలో పనులు జాప్యం జరగొద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుతో పాటు కొడంగల్ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి సమీక్షించారు.ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు భూసేకరణ పనులు జాప్యం జరగొద్దని, భూసేకరణకు అవసరమైన సర్వేయర్ల నియమించడంతో పాటు బడ్జెట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పారు. భూసేకరణ పనులను పూర్తి చేసి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు.కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద చేపట్టిన అభివృద్ధి పనులను శాఖల వారిగా సమగ్రంగా సమీక్షించారు. కొనసాగుతున్న ఆయా పనుల వివరాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో ఏ తండాలో రోడ్డు లేదన్న మాట వినిపించొద్దు, ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చూడాలని చెప్పారు. కొత్త గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీ భవనాలను నిర్మించాలని, ఈఈ స్థాయి అధికారిని నియమించి నిరంతరం పనులు పర్యవేక్షించాలని సూచించారు. ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



2వ పేజీలో...

## మంగళగిరి ప్రజల దశాబ్దాల కల కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది!

**భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి పనులు**
**మంగళగిరి ప్రజలే నా కుటుంబం...**
**వారి ఆశీస్సులే కొండంత బలం**
**ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నా**
**మన ఇల్లు మన లోకేష్ రెండోరోజు కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి 22:** రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేవిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా, మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నాకు ప్రజల ఆశీస్సులు కావాలి, మంగళగిరి నియోజకవర్గం నా సొంత కుటుంబం, ఇక్కడి ప్రజల దీవెనలే తనకు కొండంత బలాన్నిస్తాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

## విద్యార్థుల కలలుఛిద్రమయ్యాయి

మొదటిపేజీ తరువాయి...



విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహచర మంత్రులు దామోదర రాజనర్సింహ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్లు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ , ఎమ్మెల్యేలు దానం నాగేందర్లు, నవీన్ కుమార్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున ఎన్ ఎస్ యు విద్యార్థులు, వేలాదిమంది కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టి, చేతులకు సంకెళు వేసుకుని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. తనేవాత రం నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ, నినాదాలు చేస్తూ చలో లోక భవన్ కు భారీ ర్యాలీగా బయలుదేరి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించడం జరిగింది. ప్రజలు, విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచివేయడానికి అరెస్టులను ఆయుధంగా ఉపయోగించడం సిగ్గు చేటని మంత్రి విమర్శించారు.

## వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం వరుణ యాగం

మొదటిపేజీ తరువాయి...



చెబుతున్న సమాజం భగవంతుని మీద విశ్వాసం ఉన్న దృశ్య యావత్ తెలంగాణ అన్ని దేవాలయాల్లో వరుణ యాగాలు ,ఇతర పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. నేను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా హైదరాబాద్ లో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా అన్ని దేవాలయాల్లో అమ్మవారిని ప్రార్థిస్తూ మంచి వర్షాలు పడాలని పూజలు చేయడం జరుగుతుంది . మహిమత్వం గల కాకతీయుల కాలం నాటి భద్రకాళి సమేత కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వరుణయాగం చేసి మంచి వర్షాలు పడాలని స్వామి వారిని వేడుకోవడం జరిగింది.. తెలంగాణ రాష్ట్రం దేశమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగిందని అన్నారు.

## 7 వేల మెగావాట్ల 'ఎల్ నినో' షాక్‌ను తట్టుకున్న విద్యుత్ వ్యవస్థ

**జననినాదం,హనుమకొండ22:** 'ఎల్ నినో' ప్రతికూల వాతావరణ ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవిని తలపించిన విద్యుత్ డిమాండ్, పడిపోయిన జల విద్యుత్ ఉత్పత్తితో ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని× తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా తట్టుకుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. సాధారణంగా వర్షాకాలంలో 11,000 మెగావాట్లుగా ఉండే పీక్ డిమాండ్ అనూహ్యంగా 16,500 మెగావాట్లకు చేరడం, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేక 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) నిలిచిపోవడం డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థపై తీవ్రమైన షాక్ లాంటి ఒత్తిడిని తెచ్చిందన్నారు. అయినప్పటికీ, విద్యుత్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి, ముందుచూపుతో పక్కా ప్రణాళికలను అమలు చేయడం వల్లే ఈ సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామన్నారు.

హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలోవిద్యుత్ రంగ ప్రగతిపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ. పరిధిలోని కాళేశ్వరం,దేవాదుల,సీతారామ వంటి బృహత్తర ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావంతో రైతులు బోర్ వెల్స్ ఎక్కువగా వాడటం వల్ల పెరిగిన విద్యుత్ అవసరాలను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. రాష్ట్రంలో 'పవర్ కట్' అనేదే లేదని, వర్షాలు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల స్తంభాలు, లైన్లపై చెట్లు కూలినప్పుడు మాత్రమే తాత్కాలికంగా విద్యుత్ అంతరాయంకలుగుతుందని, దీనిని ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని స్పష్టం చేశారు. 'ప్రజా బాట', 'పొలం బాట' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అధికారులు స్వయంగా ప్రజల వద్దకే వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అభినందించారు. గతంలో ఎక్కువ వడ్డీలతో తెచ్చిన పాత రుణాలను 'రీస్ట్రక్చరింగ్' చేయడం ద్వారా సంస్థల రుణభారం తగ్గించి, డిస్కంలను దేశంలోనే నంబర్-1 స్థానంలో



నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యుత్ సేవా ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో ఎలక్ట్రిసిటీ ఆంబ్యులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించారు. గతంలో వైద్యారోగ్య శాఖలో 108 ఆంబ్యులెన్స్ సేవలు తీసుకొచ్చిన తరహాలోనే, ఇప్పుడు విద్యుత్ అత్యవసర సమస్యల కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లతో పాటు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా ఈ వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు ఉచిత టోల్ ఫ్రీ నంబర్1912 కు ఫోన్ చేయగానే, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా సమాచారాన్ని స్వీకరించి, ఆటోమేటిక్‌గా క్షణాల్లో సమాచారాన్ని ఆంబ్యులెన్స్ సిబ్బందికి చేరవేస్తుందని... మెసేజ్ ఆధారంగా ఆంబ్యులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు. విద్యుత్ వ్యవస్థకు మూలస్తంభాలైన లైన్‌మెన్లు, ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందని ఉద్ఘాటిస్తూ... విధి నిర్వహణలో అనుకోకుండా ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రూ. 1.20 కోట్లు బీమా సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ సమయంలో ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందించినట్లు పేర్కొన్నారు. మరోవైపు 'గృహజ్యోతి' పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల కుటుంబాల బిల్లుల మొత్తాన్ని ఆర్థిక శాఖ డిస్కం కంపెనీలకు చెల్లిస్తోందని తెలిపారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఏటా అయ్యే రూ. 14,000 కోట్ల సబ్సిడీ నిధులను× కూడా ఆర్థిక శాఖ నేరుగా డిస్కంలకు విడుదల చేస్తోందని వెల్లడించారు.

## మంగళగిరి ప్రజల దశాబ్దాల కల కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది!

మొదటిపేజీ తరువాయి...

అన్నారు. మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సికె కన్వెన్షన్ సెంటర్ లో రెండోరోజు మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గం ప్రజల ఆశీస్సులే నాకు కొండంత బలం. మీరిచ్చిన 91వేల మెజారిటీ వల్లే నేను పెద్దఎత్తున పనులు చేయగలుగుతున్నా. భారీ విజయం ఇవ్వడంవల్లే కేంద్ర పెద్దలతో మాట్లాడి పెద్దఎత్తున నిధులుతెచ్చి, అభివృద్ధి పనులు చేయగలుగుతున్నా. మంగళగిరి ప్రజల మనసు గెలిచా నేను మంగళగిరిలో పుట్టిపెరగలేదు. నాకు సొంత అక్కాచెల్లెళ్లు లేరు, మంగళగిరి ప్రజలను చూస్తుంటే సొంతవారిని చూస్తున్నట్లుగా ఉంటుంది. 2019లో మంగళగిరిలో పోటీ చేసినప్పుడు, ఇంటిపట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని మాట ఇమ్మని అడిగారు. అవగాహన లేకుండా లేనిపోని హామీలు ఇవ్వకూడదని చెప్పా. ఫలితంగా 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓటమి ఎవరికైనా బాధ కలుగుతుంది. ఓటమి నాలో కసి పెంచింది. అయిదేళ్లు అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నా. ప్రజలకు ఆరోగ్యం బాగోలేకపోతే ఎన్టీఆర్ సంజీవని క్లినిక్ ద్వారా మందులు అందించా. నిరుపేదలకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, స్త్రీశక్తి పేరిట మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లు ఇచ్చా. పేదల ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టా, కుటుంబంలో దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఖర్చులు అందించా. చెట్ల కింద సేదదీరడానికి సిమెంటు బల్లలు ఏర్పాటుచేశా. సుమారు 29 సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షంలో ఉండగా సొంత నిధులతో చేపట్టా. హామీలు నెరవేర్చేందుకు రేయింబవళ్లు పనిచేస్తున్నాగతఎన్నికల్లో ఘన విజయం సాధించాక ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు రేయింబవళ్లు కష్టపడుతున్నా. తొలివిడతలో 3వేలమందికి,రెండోవిడతలో మరో 3వేలమందికి శాశ్వత పట్టాలు పారదర్శకంగా అందిస్తున్నాం. మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు కృషిమంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నా. వందపడకల ఆసుపత్రి, గ్రామాల్లో పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాలు అభివృద్ధి చేస్తున్నా. రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నా మిత్రుల సహకారంతో, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా. ఈరోజు భారతదేశం మొత్తం నిడమర్రు స్కూలు గురించి మాట్లాడుతోంది. మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళ్లినప్పుడు తన కుమార్తెకు నిడమర్రు స్కూలులో సీటుకావాలని ఓ తల్లి నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలలో సీటుకోసం ప్రజలు దెబ్బలాడటం నేను గతంలో ఎన్నడూ చూడలేదు. వ్యవస్థను మెరుగుపర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా. మంగళగిరి నియోజకవర్గ భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. నియోజకవర్గం అంతటా చేయాలంటే 1800 కోట్లు ఖర్చు అవుతుంది. కేంద్రంతో సంప్రదించి చాలెంజ్ ఫండ్ నుంచి నిధులు తెచ్చి, రాష్ట్రప్రభుత్వ మ్యాచింగ్ నిధులు కలిపి భూగర్భ డ్రైనేజి పనులు ప్రారంభించాం. తాగునీరు, పైప్ లైన్ గ్యాస్, వందపడకల ఆసుపత్రి, మహానాడు రిటైనింగ్ వాల్ పనులు కూడా ప్రారంభిస్తున్నాం. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. మూసేసిన అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం, తాగునీటి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటుచేశాం. గుడులు, చర్చిలు, మసీదులు పనులను కూడా విడతల వారీగా చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు శక్తి వంచనలేకుండా ప్రయత్నిస్తున్నా.

## మోడీ క్షమాపణ చెప్పాలి...!

మొదటిపేజీ తరువాయి...

పగలగొట్టిందని రేవంత్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చలో పార్లమెంటు కార్యక్రమంలో పాల్గొన్న అనేక మంది విద్యార్థు లు కనిపించకుండాపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీక్ తో పాటు విద్యార్థులపై పాశవిక దాడికి బాధ్యత వహి స్తూ ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. విద్యార్థులకు మద్దతుగా ప్రధాని మోదీ నివాసం ముందు ధర్నా చేసిన ప్రతిపక్షనేత రా హుల్ గాంధీ, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంకగాంధీలపై కేంద్ర ప్రభుత్వం పాశవిక దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని నిరసిస్తూ బుధవారం జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ..ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నా రు. కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన ధర్నాలో సీఎం మాట్లాడుతూ..పేపర్ లీకు పాల్పడిన వారిని అరెస్ట్ చేసి జైలులో పెట్టాల్సిందిపోయి ప్రశ్నిం చిన విద్యార్థులపై పోలీసు లాఠీలను ప్రయోగించడం.. విద్యా ర్థులకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష పార్టీ నేతలను అరెస్ట్ చేయ డం శోచనీయమన్నారు. విద్యార్థులకు




మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ప్రధాని మోదీ నివాసం ముందు ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా నిర్వహించారని గుర్తుచేశారు. పార్లమెంటులో నీట్ పేపర్ లీక్పై చర్చ చేపట్టకుండా స్పీకర్పై బీజేపీ ప్రభుత్వంవత్తిడి తీసుకవస్తోందని విమర్శించారు. ధర్నాలో పాల్గొన్న రాహూల్గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం చిందిందని గుర్తుచేశారు. దేశం కొరకు ప్రాణాలు ఇచ్చిన ఘనత గాంధీ కుటుంబానిదని రేవంత్రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానారాజీనామా చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

## పేపర్ లీకులకు బీజేపీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్..

### విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చెలగాటం.

**పెద్దపల్లి 22:** నీట్ పరీక్షల లీకేజీ, రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్‌పై భగ్గుమన్న నిరసనలు..ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని మూడు నెలల కిందట నీట్ పరీక్ష లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు హోరెత్తాయి. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసం ముట్టడికి యత్నించిన కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంకా గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారి ఆధ్వర్యంలో బుధవారం కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక



నాయకులు,యువజన సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా చాటారు. ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ ఆందోళన సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ,సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నరేష్ తదితర పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుని పక్కకు తొలగించారు. ఆందోళనకారులను నిలువరించి ధర్నాను విరమింపజేశారు.

## "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్

### సైబరాబాద్ సీపీ సమీక్ష

**సైబరాబాద్ 22:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, అధ్యక్షతన బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, కీలక సమాచార సేకరణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి వాటి వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి, ఇప్పటికే ఉన్న కెమెరాలను పోలీసు పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో "నేను సైతం" కార్యక్రమం ద్వారా మరిన్ని సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, చాలా చోట్ల మరుగున పడిన డీవీఆర్ (ఆఫ్‌లైన్) ఆధారిత సీసీటీవీ వ్యవస్థలను ఆధునిక ఎన్‌వీఆర్ (ఆన్‌లైన్) సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేసే అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. కమిషనరేట్ వ్యాప్తంగా డీవీఆర్ వ్యవస్థలను దశలవారీగా ఎన్‌వీఆర్ విధానానికి మార్చేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, పోలీస్ స్టేషన్ల నుంచి ప్రధాన కంట్రోల్ సెంటర్ వరకు నెట్‌వర్క్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ నెట్‌వర్క్‌ను సెంట్రల్



కంట్రోల్ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఫుటేజీ నిల్వ, అవసరమైన సమయంలో ఆధారాల సేకరణ, విశ్లేషణ మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెండర్లు కెమెరాల నిర్వహణ, సాంకేతిక లోపాల పరిష్కారం, సేవల నిరంతర అందుబాటుపై పూర్తి బాధ్యత వహించాలని సీపీ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ వినియోగం, కెమెరాల నిర్వహణపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, నేరాల దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన భద్రతను అందించవచ్చని డా. ఎం. రమేష్ తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, సెంట్రల్ మానిటరింగ్, డీవీఆర్ నుంచి ఎన్‌వీఆర్ వ్యవస్థకు మార్పు ద్వారా నేరాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని, తద్వారా నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో "నేను సైతం" కార్యక్రమాన్ని మరింత విస్తరించి, నివాస గృహాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులతో అనుసంధానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతికత కలిసివస్తే సైబరాబాద్ కమిషనరేట్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో భారీ మోసం

### నిందితులను అదుపులోకి తీసుకున్న విజయవాడ పోలీసులు



**విజయవాడ22:** ఫ్లయింగ్ బోర్డర్స్' కన్సల్టెన్సీ నిర్వాహకులు సౌజన్య, శ్రీనివాస్ దంపతులను పోలీసులు అరెస్ట్ చేసారు. దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి రూ. 11.46 కోట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. హైదరాబాద్లో నిందిత దంపతులను విజయవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐరోపా దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు నిందితులు వల వేసారు. డబ్బులు తీసుకుని ఉద్యోగాలు చూపించకుండా మోసం చేసినట్లు మాచవరం, సైబర్ క్రైమ్, సింగ్నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. కొంతకాలంగా పరారీలో ఉన్న సౌజన్య, శ్రీనివాస్ దంపతులు, నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సొమ్మును స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లు గుర్తించారు. కంకిపాడు ప్రాంతంలో దంపతుల పేర్లతో పలు స్థలాల కొనుగోలు చేసారు. స్థలాల లావాదేవీల విలువ సుమారు రూ. 1.42 కోట్లుగా పోలీసులు గుర్తించారు. మరిన్ని ఆస్తుల వివరాల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. సంస్థ కార్యాలయంలో సోదాలు జరుపుతున్నారు. పలు ల్యాప్టాప్లు, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

### ముగ్గురు హైదరాబాద్ వాసులు మృతి



**హైదరాబాద్22:** అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. షేక్ అబ్దుల్ నవీద్, నజేయా సల్మా దంపతులు, వారి ముగ్గురు పిల్లలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో నజేయా సల్మా (45), కుమార్తె నిహాయీన్ షేక్ (19), కుమారుడు ఉమర్ షేక్ (14) అక్కడికక్కడే మృతి చెందారు. షేక్ అబ్దుల్, ఐదేళ్ల కుమార్తె ఖదీజా తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నగరంలోని సైదాబాద్ లోని వాణి నగర్ కు చెందిన షేక్ అబ్దుల్ నవీద్ అమెరికాలో ప్రముఖ ఫార్మా కంపెనీ మెర్క్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

జననినాదం

గురువారం 23 జూలై 2026

# బురదలోనే ప్రయాణం..

## మారేపల్లి--సర్కెపల్లి రహదారి దుస్థితి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



**జననినాదం,వాంకిడి ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 22:** వాంకిడి మండలంలోని మారేపల్లి--సర్కెపల్లి గ్రామాలను కలిపే ప్రధాన రహదారి వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. రహదారి అంతా బురదమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు తరచూ బురదలో కూరుకుపోతుండగా, ప్రయాణికులు వాటిని తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఎద్దుల బండ్లు సైతం నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో గ్రామాలకు చేరుకోవడం కూడా కష్టంగా మారింది.

**ప్రతి ఏటా ఇదే సమస్య...**

వర్షాకాలం వచ్చిందంటే ఈ రహదారిపై ప్రయాణం దుర్భరంగా మారుతోంది. స్వల్ప వర్షానికే రహదారి బురదమయంగా మారిపోతుండగా, భారీ వర్షాల సమయంలో పూర్తిగా రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపైనే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. బురదలో నడవాల్సి రావడంతో సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





మరోవైపు రైతులు విత్తనాలు, ఎరువులు, పంటలను తరలించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు సరిగా వెళ్లకపోవడంతో రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు.

**అంబులెన్స్‌లకూ అడ్డంకి..**

అత్యవసర వైద్య సేవలు అందించడంలోనూ రహదారి దుస్థితి అడ్డంకిగా మారుతోంది. గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రులకు తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. హామీలకే పరిమితంప్రతి ఎన్నికల సమయంలో రహదారిని బీటీ రహదారిగా నిర్మిస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నా, ఎన్నికలు ముగిసిన తర్వాత సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్థులు....మారేపల్లి--సర్కెపల్లి రహదారిని వెంటనే బీటీ రహదారిగా నిర్మించాలని, అప్పటి వరకు అత్యవసరంగా గ్రావెల్ వేసి రాకపోకలు పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. రహదారి పక్కన కాలువలు నిర్మించి, ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం చూపాలని అభిప్రాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

# జాబితాలో అక్రమాలకు తావివ్వొద్దు

## కాంగ్రెస్ బీఎల్ఏలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ సూచన



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 22:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సూచించారు. బుధవారం కెరమెరి మండలంలోని చందుగూడలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బీఎల్ఏల పనితీరును సమీక్షించిన సుగుణక్క.. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని, ఎవరిపేరూ అన్యాయంగా తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడంతో పాటు, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమైందని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్నాథ్‌రావు, మండల బీఎల్ఏ అబ్జర్వర్ సుజాయిత్ ఖాన్, సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజీద్, కొట్రంగే తిరుపతి, మహమ్మద్, రావుఫ్, దుర్గయ్య, మురళి, బీఎల్‌వోలు అనిత, అనసూయ, బీఎల్ఏ ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లీక్‌పై రగిలిన కాంగ్రెస్..

**రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీ చార్జ్‌ని వ్యతిరేకిస్తూ...**

**కళ్లకు గంతలతో గాంధీ విగ్రహం ఎదుట నిరసన**

**ప్రధాన రహదారిపై రాస్తారోకో**

**ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్..**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 22:** నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టు, ఢిల్లీలో నీట్ అంశంపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు కళ్లకు నల్ల రిబ్బన్లు



కట్టుకుని శాంతియుత నిరసన తెలిపారు. అనంతరం గాంధీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ ప్రశ్నపత్రాలను కోట్ల రూపాయలకు విక్రయించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీక్‌కు బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా శిక్షించాలనిడిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని సుగుణక్క మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై పోలీసుల దాడిని ఖండిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు టెకం గంగారాం, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, సర్పంచులు, కౌన్సిలర్లు, డీసీసీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసభ్య పోస్టులపై చర్యలు తీసుకోవాలి..

## ఆసిఫాబాద్ సీఐకి యువజన కాంగ్రెస్ ఫిర్యాదు



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 22:** ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, బెదిరింపులు, అసభ్య పదజాలం, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐకి ఫిర్యాదు చేశారు. జూలై 18న సరూర్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ్ సభ అనంతరం సోషల్ మీడియాలో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలపై అసభ్య, అవమానకర, బెదిరింపు వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయని, వాటిని పోస్టు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యానికి అవసరమే అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు, అసభ్య భాష, విద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బురుస వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి నితిన్, అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏలగల సాయికుమార్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ టేకం భీమేష్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు వినోద్, టౌన్ అధ్యక్షుడు ప్రభాకర్, వాంకిడి మండల ఇన్‌చార్జి అధ్యక్షుడు ఉప్పల కృష్ణ, సిర్పూర్ మండల అధ్యక్షుడు తరుణ్, కాగజ్‌నగర్ ఇన్‌చార్జి పట్టణ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్, అసెంబ్లీ కార్యదర్శి పార్వతి సాయి, నాయకులు బాలు నాయక్, ఏండ్ల రవి, బాను తదితరులు పాల్గొన్నారు.

# జోడేఘాట్‌లో భీంకు నివాళులర్పించి....

## ఆశ్రమ పాఠశాల తనిఖీ ..



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 22:** గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ జాదవ్ బుధవారం కెరమెరి మండలంలోని జోడేఘాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అమరవీరుడు కొమురం భీం నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, విద్యా బోధనపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ శ్రీనివాస్, గ్రామ పటేల్ పెందర్ రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం మోతీరాం, కొమురం భీం మ్యూజియం క్యూరేటర్ ఆడ దొందేరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రతే పోలీసుల ప్రాధాన్యం

## ఎస్పీ నితిక పంత్... లింగాపూర్,సిర్పూర్(యు)పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ






**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ 22:** ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. బుధవారం లింగాపూర్,సిర్పూర్(యు) పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తత సూచనలు జారీ చేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని, నాణ్యమైన దర్యాప్తుతో కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో జైనూర్ సిఐ రమేష్.లింగాపూర్ ఎస్ఐ సురేష్,సిర్పూర్(యు) ఎస్ఐ కోమరయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షంలోనూ.. విధుల్లోనే..!



**జననినాదం,తిర్యాణి 22:** ఎన్నికల విధుల్లో భాగంగా మంగి హాస్టల్‌గూడకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించారు. గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో సిగ్నల్ లభించే ప్రాంతానికి వెళ్లి, గొడుగు ఆసరాగా చేసుకుని ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇంటింటికీ సేకరించిన ఓటర్ల వివరాలను సకాలంలో నమోదు చేసేందుకు ప్రతికూల వాతావరణాన్నీ అధిగమించి బాధ్యతలు నిర్వర్తించారు. వర్షంలోనూ విధి పట్ల ఆమె చూపిన అంకితభావాన్ని స్థానికులు అభినందించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమయానికి పూర్తి చేయడంలో బీఎల్‌వోలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

# విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన





**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 22:** పోలీసుల ఆధ్వర్యంలో కెరమెరి మండలంలోని ఆశ్రమ పాఠశాల హట్టిలో బుధవారం విద్యార్థులకు సైబర్ భద్రత, బాలల రక్షణ చట్టాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కెరమెరి ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లు, చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను అవసరమైన వేరకే వినియోగించాలని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఓపెన్ చేయరాదని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి గోప్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అదేవిధంగా బాలల రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, గంజాయి తదితర మత్తు పదార్థాల దుష్పరిణామాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, డయల్-100 సేవల ప్రాముఖ్యత, చిన్నారుల భద్రత, కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోనేరావు, ఆసిఫాబాద్ కళాబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రం లో మహిళల ఆషాఢ మాస సంబరాలు

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 22:** ఆషాఢ మాసం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహిళలు ఆషాఢ మాస సంబరాలలో భాగంగా బుధవారం గోరింటాకు వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గోరింటాకు పెట్టించుకుంటూ ఆషాఢ మాసపు ఆచారాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ సంప్రదాయ పాటలు పాడారు మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సౌభాగ్యం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. పండుగ వాతావరణంలో చిన్నారులు, యువతులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కోడికాళ్ల శశిరేఖ, కోలిపాక కావ్య, సరిత, లావణ్య తదితర మహిళలు పాల్గొని గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. భారతీయ సంస్కృతిలో గోరింటాకు మహిళల అందానికి ప్రతీక మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం శుభప్రదమని, ఇది చల్లదనాన్ని కలిగించి మానసిక ప్రశాంతతను అందిస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలంటే ఇలాంటి



వేడుకలను ప్రతి ఏడాది నిర్వహించాలని మహిళలు అభిప్రాయపడ్డారు. మొత్తానికి మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన గోరింటాకు ఆషాఢ మాస సంబరాలు మహిళల సందడి, సంప్రదాయ సోయగం, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి.

## వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

**: డాక్టర్ జాహ్నవి... హాస్టల్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన**

**జననినాదం,క్యాతనపల్లి జులై 22:**
మందమర్రి పట్టణంలోని 2వ జోన్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహంలో డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు వర్షాకాలంలో పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చర్మవ్యాధులు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తడి దుస్తులు ధరించకుండా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో లభించే ఆహార పదార్థాలను తీసుకోకూడదని తెలిపారు. శరీరంలో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే వ్యాధిని ప్రారంభ దశలోనే పూర్తిగా నయం చేసుకోవచ్చని వివరించారు. అనంతరం



సీజనల్ వ్యాధుల లక్షణాలతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు ఫలితాలపై పున:సమీక్ష చేయాలి... వినతి పత్రాలు

**అందజేసిన సాలేంద్ర సత్యనారాయణ భీమనాథుని సుదర్శన్**

**మెడికల్ బోర్డును రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి**

**మందమర్రి ఏఐటీయూసీ నాయకుల డిమాండ్**

**జననినాదం,ఖ్యాతనపల్లి, జులై 22:** ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డుపై సింగరేణి అధికారులు పున:సమీక్ష చేయాలని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు,పలు విభాగాల్లోని అధికారులకు బుధవారం వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 2000 మంది కార్మికులు ఏళ్ల తరబడి సింగరేణి కార్మికులు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుంటే, కేవలం 120 మందికి మాత్రమే బోర్డు నిర్వహించడం సమంజసం కాదని అన్నారు. 28 మంది కార్మికులు మెడికల్ బోర్డుకు హాజరు కావాల్సి ఉండగా సమాచారం సకాలంలో అందించకపోవడంతో యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గతంలో నిర్వహించిన మెడికల్ బోర్డు తో పోలిస్తే అత్యంత తక్కువ



శాతంఅని పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ గనుల్లో పనిచేసే కార్మికులకు మోకాళ్ళ,కీళ్ల నొప్పులు వెన్నుముక,శ్వాసకోశ సమస్యలు ఉంటాయని వాటిని పరిగణలోకి తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో ఉన్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారిని గుర్తించి వారికి వెంటనే మెడికల అన్ఫిట్ చేయాలని యాజమాన్యంని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఐటియుసి నాయకులు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

**క్యాతనపల్లి జనని నాదం జూలై 22 :** మందమర్రి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని వారాహి దేవి ఆలయంలో నవరాత్రు లా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారాహిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి హోమం అభిషేకం,కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి దామోదర శాస్త్రి మాట్లాడుతూ వారాహి దేవిని పూజించడం వల్ల మహిళలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని తమ తమ కోరికలు నెరవేరుతాయని అమ్మవారి నామస్మరణ జగత్కు మూలమని నమ్మిన భక్తులను వెన్నంటి ఉంటుందని సకల జీవ జంతు జాలంబులను కాపాడేది అమ్మవారిని భక్తుల నమ్మకాలను వెన్నంటే ఉంటుందని



పేర్కొన్నారు. వారాహి దేవి అనుగ్రహం వల్ల కుటుంబం అంతా సుఖ సంతోషాలతో జీవిస్తారని ఆయన సూచించారు. నాగమణి శ్రీనివాస్ దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

**– పాఠశాలల అభివృద్ధి, భద్రతా చర్యలు.**

**– ఓటరు జాబితా సవరణ, రెవెన్యూ పనులపై సమీక్ష.**

మంచిర్యాల, జిల్లా ప్రతినిధి జన నినాదం జూలై 22,
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సి.ఐ. రవీందర్‌తో కలిసి సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సి.సి. కెమెరాలు, భోజనశాల, వంటశాల, అదనపు గదుల నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించారు. బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకొని సిసి కెమెరాల ఏర్పాటు చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్ బి.పి.సి. విద్యార్థులతో నేరుగా



మాట్లాడి బోధన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, ముఖ్యంగా వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ సంతోష్ కుమార్‌తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని సూచించారు. మందమర్రి, బెల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాలను కూడా సందర్శించి భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు.
సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి వివిధ దరఖాస్తుల పరిష్కార విధానాన్ని పరిశీలించి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.
తదనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కాసిపేట మండల తహసీల్దార్ సునీల్, సింగరేణి సంస్థ మందమర్రి, గోలేటి ఏరియాల జనరల్ మేనేజర్లతో కలిసి కాసిపేట ప్రాంతంలో సింగరేణి నూతన ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కొరకు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. అలాగే తాండూర్ మండలంలో తహసీల్దార్ జ్యోత్స్న, గోలేటి ఏరియా జనరల్ మేనేజర్‌లతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ లో రాహుల్ గాంధీ అరెస్టు

**గోదావరి ఖనిలో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా**

**పాల్గొన్నఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**

**జననినాదం,గోదావరిఖని22:** ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన నిరసన కార్యక్రమంలో నిరుద్యోగ యువతపై దాడి చేయడాన్ని నిరసిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం ఎదుట చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ బుధవారం గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం ఎదుట రాజీవ్ రహదారిపై ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమేనని అన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం, విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం బీజేపీ ప్రభుత్వంలో



నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ అధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్ నిరసనగా తాండూరు లో కాంగ్రెస్ నిరసన


**తాండూరు22 :** ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తాండూరు మండలం మదారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ అంశంపై ఆందోళన చేపట్టిన విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సురం రవీందర్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్, మదారం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు భీమా రాజు కుమార్తో పాటు పుట్ట శ్రీనివాస్, ఇందురి సత్యం, కొండగోర్ల అంజి, జాగిర్ల రమేష్, తోట శ్రీనివాస్, అసంపెల్లి శ్రీనివాస్, మిసా శంకర్, పుట్ట పోషం, పుల్లూరి శ్రీనివాస్, గొర్లపెల్లి నరేష్, నులుకొండ వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, నారా సంజీవ్, గుద్దె తిరుపతి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం బాధితులను ఆదుకున్న ఖని పోలీసులు

**గోదావరిఖని22:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని ఎన్టీపీసీ క్రషర్నగర్ రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గోదావరిఖని వన్టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే స్పందించి గాయపడిన వారిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. గోదావరిఖని వైపు వెళ్తున్న ఓ లారీకి టైరు పంక్చర్ కావడంతో దానిని రోడ్డుపై నిలిపి ఉంచారు. అదే సమయంలో ఛత్తీస్గఢ్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ వెనుక నుంచి ఆ లారీని ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు డీసీఎం వ్యాన్ క్యాబిన్ పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. అదే సమయంలో నైట్ పెట్రోలింగ్లో ఉన్న వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ను సురక్షితంగా బయటకు తీసి, గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సకాలంలో చికిత్స



అందేలా చర్యలు చేపట్టారు. ప్రజా భద్రత,నేరాల నియంత్రణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు కూడా పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం అందించిన పోలీసు అధికారుల సేవలను స్థానిక ప్రజలు అభినందించారు.

## ప్రజల ఆదరణతో సేవలందించిన పోలీసు.. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

**కన్నెపల్లి సర్పంచ్ తుంరం మాన్కు**

**జననినాదం, తిర్యాణి 22:** తిర్యాణి పోలీస్ స్టేషన్‌లో ఐదేళ్లుగా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ధరావత్ శంకర్‌ను కన్నెపల్లి గ్రామ సర్పంచ్ తుంరం మాన్కు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుంరం మాన్కు మాట్లాడుతూ కానిస్టేబుల్ శంకర్ విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందించారని కొనియాడారు. బదిలీపై వెళ్తున్న ఆయన భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలకు



చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెడ్మ శంకర్, తిరుపతి, సతీష్, దీంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి యువ కార్మికుడి మృతి



**జననినాదంక్యాతనపల్లి,జూలై22:** కేరళకు రైలులో ప్రయాణిస్తున్న ఓ యువ కార్మికుడు ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందపడటంతో మృతి చెందిన ఘటన మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన మణి భూషణ్ కుమార్ (22), తండ్రి బాలేశ్వర్ రామ్, ఉపాధి నిమిత్తం కేరళకు రైలులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందపడిపోయాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## భారీ వర్షాల వేళ అప్రమత్తతే ప్రాణ రక్షణ: సీఐ ఆర్. కృష్ణ

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 22:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నీల్వాయి, కోటపల్లి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ సూచించారు. ప్రాణహిత నది, వాగులు, వంకలు, చెరువులు, వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లవద్దని, సెల్ఫీలు దిగడం, స్నానం చేయడం, చేపల వేటకు వెళ్లడం, వరద నీటిని దాటే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న వారు గోడల్లో పగుళ్లు, పైకప్పు నుంచి నీరు కారడం, గోడలు వంగిపోవడం వంటి ప్రమాద సూచనలు కనిపిస్తే వెంటనే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దని తెలిపారు. చిన్నపిల్లలను నదులు, వాగులు, చెరువులు, వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వరద ముప్పు, ఇల్లు కూలే ప్రమాదం, తెగిపోయిన విద్యుత్ తీగలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు



కనిపిస్తే వెంటనే డయల్--100కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ మొదటి ప్రాధాన్యమని, వర్షాకాలంలో ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండి అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ ఆర్. కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

## సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 22:** జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామా, భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూవి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులతో



కలిసి పరిశీలించారు. రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, సంబంధిత అధికారులు రైతుల సమన్వయంతో కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లిఖార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నా రూ

## హాస్టల్ విద్యార్థుల వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 22:**మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ ట్రైబల్ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థుల వద్ద నుంచి స్కాలర్‌షిప్ డబ్బుల పేరిట రూ.600 చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్న వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ెూబు గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, రెక్కాడితే గానీ డొక్కాడని పేద గిరిజన విద్యార్థులను మాయమాటలతో మోసం చేసి, అప్లికేషన్ పేరిట వారి వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు...ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా హాస్టల్ వార్డెన్ ప్రవర్తిస్తున్నారని, తనకు అనుకూలంగా కొంతమంది విద్యార్థులను ఏర్పాటు చేసుకుని వారితోనే డబ్బుల వసూళ్లు చేయిస్తున్నారని ఆరోపించారు...అందువల్ల జిల్లా అధికారులు ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ ుఎఖు, చేరాల వంశీ జీూా, రేగుంట క్రాంతి కుమార్ ుూా, బచ్చలి అభిరామ్ చీూజ,అవునూరి ప్రసాద్ ూదీూఖీ,సాగర్ విద్యార్థి నిరుద్యోగ జీూజ మరియు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుంది**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్**

**జననినాదం,తిర్యాణి22:** విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ అన్నారు. రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ బుధవారం తిర్యాణి మండల కేంద్రంలోని కొమురం భీం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆరోపించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేయడమే కాకుండా, ఆ ఘటనను ప్రశ్నించిన ప్రతిపక్ష నేతను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యని విమర్శించారు.కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఓటర్ల జాబితాలో అక్రమాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని



ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు గ్రామీణ స్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్, జిల్లా నాయకులు బొల్లం వెంకన్న, అంకం గౌరయ్య, బుర్ర రమేష్ గౌడ్, కూన సురేష్, గణపతి, చంద్రమౌళి, దుర్వ చంద్రకాంత్, తట్ల ఎల్లయ్య, మంగ రాజ్యం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్ ఘటన కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన.

**కరీంనగర్ 22:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ,నీట్ పేపర్ లీక్ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని కార్ఖానగడ్డ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు శాంతియుత నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముట్టడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తాజా మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,



హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ గారు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గారు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 22:** మహిళా సంఘాల ఆర్థిక సాధికారతలో బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడం, బ్యాంక్ లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయడం, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు--సెర్ప్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ డే - ఎన్.ఆర్.ఎల్.ఎం. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ అంశంపై ఒకరోజు అవగాహన శిక్షణా కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు బ్యాంకులు, సెర్ప్ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు సకాలంలో, అవసరమైన మేరకు రుణాలు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు, క్రెడిట్ లిమిట్ల పునరుద్ధరణ, పెండింగ్ రుణ దరఖాస్తుల సత్వర పరిష్కారం, వార్షిక రుణ లక్ష్యాల సాధన, మహిళా సంఘాలకు నాణ్యమైన ఆర్థిక సేవలను మరింత సమర్థవంతంగా అందించే విధానాలపై సమగ్రంగా



శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. బ్యాంకులు--సెర్ప్ మధ్య మరింత సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని, ప్రతి మహిళా సంఘానికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రతి బ్యాంకు తన వంతు సహకారం అందించాలని తెలిపారు.వర్షాకాలంలో పారిశుద్ధ్యం, నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించాలివర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి పరిస్థితులను పరిశీలించి వర్షపు నీటి పారుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై సమీక్షించారు. వర్షాకాలంలో ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మున్సిపల్ సిబ్బంది చేపట్టే చెత్త సేకరణ కార్యక్రమానికి సహకరించాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా చూసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, మంచిర్యాల, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, బ్యాంక్ లింకేజ్ విభాగ అధికారులు, మెప్మా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమమే నా తొలి ప్రాధాన్యం

**జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 22:** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆశ్రమ పాఠశాలల బలోపేతం, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు అంకితభావంతో పనిచేస్తానని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (డీటీవో) జాదవ్ అంబాజీ అన్నారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజ్ గోండ్ సేవా సమితి జాతీయ అధ్యక్షుడు సిడం అర్జు మాస్టర్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాదవ్ అంబాజీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గిరిజన సంక్షేమ శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాలు, అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం రాజ్ గోండ్ సేవా సమితి జాతీయ అధ్యక్షుడు సిడం



అర్జు మాస్టర్ మాట్లాడుతూ జాదవ్ అంబాజీ పదోన్నతి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజనుల సంక్షేమం కోసం ఆయన విశేష సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సార్మేడి అధ్యక్షుడు కుర్సెంగా మోతిరామ్, కుమరం మాధవరావు, కూడ్మేత మారోతి, తాను, పీవీటీజీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భీంరావ్, రాజ్ గోండ్ సేవా సమితి నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆస్తి వివాదంపై అత్తపై హత్యాయత్నం

హత్యాయత్నం కేసులో కోడలిని చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు.దీర్ఘకాలంగా ఉన్న కుటుంబ ఆస్తి వివాదం కారణంగా తన అత్త దేవరై పద్మావతి ని హత్య చేయడానికి యత్నించిన కోడలు డి. విజయలక్ష్మిని పోలీసులు అరెస్టు చేశారు.కేసు వివరాలు :చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత (ఃౄ), 2023లోని సెక్షన్ 109 కింద క్రైమ్ నెం. 356/2026 నంబరుతో ఒక కేసు నమోదు చేయబడింది.సంక్షిప్త వాస్తవాలు:-21.07.2026న ఉదయం సుమారు 09:00 గంటలకు, సికింద్రాబాద్, చిలకలగూడ ఎరుకల బస్తీలో, బాధితురాలు ఇంటి మొదటి అంతస్తులో ఒంటరిగా ఉన్నప్పుడు, నిందితురాలు తన అత్తపై పదునైన కూరగాయలు కట్ చేసే కత్తితో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితురాలు బాధితురాలి జుట్టు పట్టుకుని, ఆమెను ఇంటి లోపలికి లాక్కెళ్లి, ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో మెడ మరియు వేళ్లపై కత్తితో తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపణలు ఉన్నాయి.బాధితురాలి సహాయం కోసం వేసిన కేకలు విన్న ఇరుగుపొరుగు వారు సంఘటనా స్థలానికి పరుగెత్తుకొచ్చారు. గాయపడిన బాధితురాలిని వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఆమెకు అత్యవసర వైద్య చికిత్స అందించారు.

నిందితురాలి బాధితురాలికి మధ్య చాలాకాలంగా గృహ ఆస్తి వివాదాలు ఉన్నాయని విచారణలో వెల్లడైంది. ఈ వివాదాల కారణంగానే ఈ దాడి జరిగిందని భావిస్తున్నారు.విచారణ:కేసు నమోదు చేసిన వెంటనే, దర్యాప్తు బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించి, సంఘటనా స్థల పరిశీలన చర్యలు చేపట్టి, శాస్త్రీయ ఆధారాలను సేకరించి, నేరానికి ఉపయోగించినట్లు అనుమానిస్తున్న ఆయుధాన్ని స్వాధీనం చేసుకుని, సాక్షులను విచారించింది.22.07.2026న, విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. విచారణ సమయంలో, నిందితుడు స్వచ్ఛందంగా నేరాన్ని అంగీకరించింది..

## ప్రశ్నించడం

ప్రశ్నించడమే పాపమై పోయింది ఈ స్వతంత్ర దేశంలో
తిరగబడితే సెక్షన్లు అంటగడుతుంది ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ
ఇంకా ఎన్నాళ్లు ఈ బానిసత్వం ఇంకా ఎన్నేళ్లు ఈ అణచివేత
ప్రశ్నిస్తే నక్సలిజాన్ని అంటగడుతుంది.ప్రశ్నిస్తే దేశ ద్రోహులనీ
ముద్ర వేస్తుంది ఈ వ్యవస్థ నీళ్ళకోసం, ప్రశ్నిస్తే లాఠీ ఛార్జీలు
హక్కుల కోసం పోరాడితే జైలు గోడలకు అంకితం చేస్తారు.
ఉద్యోగాల కోసం పోరాడితే ఒంటిపై నెత్తుటి గాయాలతో చిత్రవధ
చేస్తారు.ఈ దొంగపాలనను,దొర పాలనను ప్రశ్నించేదెవరు.
సామాన్య వ్యక్తులు ప్రశ్నిస్తే దొంగకేసులు పెట్టీ చిట్టా విప్పుతారు
అధికారాన్ని అరచేతిలో పెట్టుకొని ఆడించే అధికారులందరో ఈ
నా దేశంలో ,ఆధిపత్యాన్ని చెలాయించే దొరలెందరో ఈ స్వతంత్ర
దేశంలో స్వేచ్ఛ, సమానత్వానికి తావు లేకుండా పోయింది
ప్రజల సొమ్మును పోగుచేసుకుని గర్వంతో తిరిగే నాయకులెందరో
సామాన్య వ్యక్తుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే దొరలెందరో
ప్రశ్నిస్తే నెత్తురు కళ్ళజూస్తారు.ప్రశ్నించే వారి గొంతుకు గోరి
కడుతున్నారు.ఒక్క గొంతును నొక్కి పడితే వేల గొంతులు ఈ



భూమాత గర్భ గుడి నుండి పుట్టుకొస్తూనే ఉంటాయి.
ప్రశ్నించే గొంతును నొక్కి పడతారేమో గానీ ప్రశ్నించే తత్వాన్ని
కాదు...

**దీ. చంద్రకళ MA తెలుగు**
**హుజూర్ నగర్ సూర్యాపేట.**

# భూసేకరణ పనులువేగవంతంగా చేపట్టాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ 22:** జిల్లాలో చేపట్టిన కీలక సాగునీటి, రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం,నేషనల్ హైవేస్ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాలేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర భూసేకరణ పూర్తయింది, ఎంత పెండింగ్‌లో ఉంది, ఎదురవుతున్న సమస్యలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్‌జగిత్యాల ఫోర్‌లేన్ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంత సేకరించారు.ఇంకా ఎంత మిగిలి ఉంది, పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయని వివరాలు తెలుసుకున్నారు. అలాగే కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ భూసేకరణ, రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఆర్‌ఓబీలు నిర్మాణానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల ప్రభావిత రైతులకు, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తికాని ప్రాంతాల్లో వెంటనే సర్వే చేపట్టి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు చేసి వివాదాలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం ఆర్ అండ్ ఆర్ వంటి అంశాలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందించి, పునరావాస చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, కరీంనగర్ ఆర్డీవో షర్మిల, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేద్దాం

కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ 22:** రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అధికారులు చూడాలిప్రమాదాలు జరిగే చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలికలెక్టర్ చిత్రా మిశ్రారోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్‌అండ్ బీ అధికారులు, ఆర్టీసీ, ఎన్ హెచ్ఏఐ పీడీ భరద్వాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.రోడ్డు భద్రత కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనిఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో వరద నిలిచే రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి.. నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చి దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. వాహనదారులకు తెలిసేలా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, కల్వర్టులకు పసుపు రంగు వేయించి హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో లైటింగ్ వ్యవస్థ మెరుగుపరచాలికరీంనగర్ నగరపాలక పరిధిలో ప్రధాన రహదారులపై లైటింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు,వాహనదారులకు సైతం రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు నిఘా, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు , సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్ ఎన్ఫోర్స్మెంట్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ ప్రక్రియ మొత్తం 60 రోజుల్లో పూర్తి కావాలని ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీస్ శాఖ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జాతీయ రహదారిపై ప్రయాణించే వారి కోసం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 1033 గురించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట 22:** చిన్నకోడూర్ మండలంలో పలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పలు ప్రభుత్వ స్థలాలు అనంతగిరి రిజర్వాయర్ అతి సమీపంలోని చిన్నకోడూర్ మండలం కిస్టాపూర్ గ్రామ శివారులోని ఇల్లంతకుంట వెళ్ళే రోడ్ వెంబడి గల 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలనీ చుట్టూ సర్వే నిర్వహించి హద్దులు వేసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా ఎల్లవుడు నిఘా పెట్టాలని తహసిల్దార్ సలీం ను ఆదేశించారు.అనంతరం మండలంలోని అల్లీపూర్ శివారులోని అనంతగిరి రిజర్వాయర్ పక్కన గల నీటిపారుదల శాఖ వారి స్థలాన్ని పరిశీలించారు.

# బైక్‌లు, పంచలోహ విగ్రహాల దొంగతనాలకు పాల్పడుతున్న షేక్ సద్దాం అరెస్



**అంబర్పేట 22:** సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఒకవైపు ద్విచక్ర వాహనాలను, మరోవైపు దేవాలయాల్లోనీ పంచలోహ విగ్రహాలను దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అంబర్పేట్ పోలీసులు అరెస్ట్ చేశారు అంబర్ పేటలో అనుమానాస్పదంగా తిరుగుతున్న షేక్ సద్దాం అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు మరియు రెండు పంచలోహ విగ్రహాలు స్వాధీనం చేసుకున్నట్లుఏసీపి జగన్ తెలిపారు. ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న బైక్‌లను దొంగిలించి బైక్‌లతో పరారయ్యేవాడు.కేవలం బైక్ దొంగతనాలతో ఆగకుండా, రాత్రి సమయాల్లో దేవాలయాలలో విగ్రహాలు దొంగిలించేవాడునీ తెలిపారు. అంబర్పేట్ టీం అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా, అతడు చేసిన వరుస నేరాలను ఒప్పుకున్నాడు.కాలనీవాసులు, ఆలయ కమిటీలు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలనీ తెలిపారు.

# నిరుద్యోగ భరోసా యాప్ ప్రారంభోత్సవం

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర




**జయశంకర్ భూపాలపల్లి.22:** నేడు దేశంలోని యువత పిడికిలి బిగించి ఈ నియంతృత్వ ప్రభుత్వాలు పోవాలి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రావాలి అనే నినాదంతో ముందుకు పోతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. హన్మకొండలో బుధవారం రాష్ట్ర వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగకరంగా విన్నర్స్ ఆన్లైన్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఏర్పాటు చేసిన నిరుద్యోగ భరోసా ఆన్లైన్ కోచింగ్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ఈరోజు మన యువతరం భారతదేశం యొక్క సంపద, దేశానికి ఉండేటువంటి ఔన్నత్యంతో మన దేశ యువతరం ఈరోజు ప్రపంచంలో నలుమూలల ఎక్కడికి పోయినా మన వాళ్ళు కనబడతా ఉంటారు.దానికీ కారణం మన వాళ్ళు ఎన్నో దేశాలల్లో అన్ని రంగాలలో మన దేశ ప్రజలు నెంబర్ వన్ గా ఉన్నారు. మనదేశంలో మన రాష్ట్రంలో కూడా ఈనాటి యువతరానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భ్రమలు కల్పించిన ప్రభుత్వాలు, వారికి ప్రజలు అవకాశాన్ని ఇచ్చిన తరువాత వాటిని గాలికి వదిలేసి ఈరోజు ఒక నియంతృత్వ పరిపాలనను ఈ రాష్ట్రంలో కొనసాగిస్తున్నట్టువంటి ఈ ముఖ్యమంత్రి, ఈరోజు నిరుద్యోగులు మాట్లాడితే ఆంక్షలు, రైతుల మాట్లాడితే ఆంక్షలు,ఉద్యోగులు మాట్లాడితే దాడులు ఇవన్నీ కూడా ఈ రాష్ట్రంలో పరిపాటిగా సాగుతున్నాయి.ఈరోజు భారతదేశంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి గారు కూడా నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం ఇది మా యొక్క మాట అని చెప్పడం జరిగింది. పన్నెండు సంవత్సరాలు పూర్తి అయింది, ఇప్పటి వరకు అక్కడ కూడా ఎటువంటి పురోగతి లేదు.నేడు ఢిల్లీ నగర వీధుల్లో నీట్ పరీక్ష లికేజిని యువతరం ప్రశ్నించి ఒక్క నిరసన కార్యక్రమం చేస్తే వారిని పిలిచి మాట్లాడి,ఆ సమస్యను సానుకూలంగా పరిష్కారం చేయాల్సింది పోయి ప్రభుత్వం యొక్క నియంతృత్వ ధోరణిని కేంద్రం ప్రభుత్వం అవలభించడం ద్వారా నేడు దేశంలోని యువతరం అంతా పిడికిలి బిగించి ఈ ప్రభుత్వాలు పోవాలి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రావాలి అనే ఒక్క నినాదంతో ముందుకు వెళుతున్నారు.కాబట్టి ముఖ్యంగా మన దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో హైదరాబాద్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతని కలిసి వారికీ ఒక్క భరోసా కల్పించే ప్రయత్నం చేసిండు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు అవుతున్న రాహుల్ గాంధీ గారికి మన రాష్ట్ర యువత పడుతున్న కష్టం వారికీ కనపడటం లేదు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ప్రజలను మోసం చేసింది కాబట్టి ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఈరోజు మన రాష్ట్రాన్ని సాధించిన పార్టీ,పది సంవత్సరాలు మన రాష్ట్రాన్ని పరిపాలన చేసిన పార్టీ, నిరుద్యోగులకు ఒక్క విశ్వాసాన్ని కల్పించి ప్రభుత్వ రంగంలోనే కాక, ప్రయివేట్ రంగంలోను అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన బిఆర్ఎస్ పార్టీ నేడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది. అందులో భాగంగానే రాష్ట్రంలో ఏ రంగంలోనైనా, ఎక్కడ అన్యాయం జరిగిన, అది ఏ వర్గానికి జరిగిన అక్కడ బిఆర్ఎస్ పార్టీ వారికీ అండగా ఉండి,వారికీ న్యాయం జరిగే వరకు పోరాడుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా యువత చేడు అలవాట్లకు దూరంగా ఉంటూ,సమాజంలో మంచి పేరుతో చరిత్రలో మనకి అంటూ ఒక్క పేజీ లిక్కించుకునే విదంగా బ్రతకాలని కోరారు

# హుస్నాబాద్ లోమంత్రి పొన్నం ప్రభాకర్ మహాధర్నా




**హుస్నాబాద్ 22:** హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ,ఇతర ఎంపీలు ముఖ్య నేతల అరెస్టులకు నిరసనధర్ మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్నా. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల పై లాఠీచార్జిని నిరసిస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమం లో నిరంకుశత్వంగా వ్యవహరిస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా.నీట్ పేపర్ లీకేజీ కి కారణమైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలినీట్ అంశంపై పార్లమెంట్లో చర్చ జరగాలినీట్ పేపర్ లీక్ పై హోంమంత్రి సమాధానం చెప్పాలి. నీట్ పేపర్ లీక్ తో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్రేషియా ఇవ్వాలిఢిల్లీలో విద్యార్థుల లాఠీచార్జి హింసపై విచారణ జరిపించాలని ప్లకార్డులతో నిరసన, ధర్నా లో పాల్గొన్న అన్ని మండలాల అధ్యక్షులు సర్పంచ్ లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మమాట్లాడుత. దేశంలో జరుగుతున్న అనేక పరిణామాల్లో ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్న పార్టీ గా విద్యార్థులపై జరిగిన దాడికి నిరసనగా వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ప్రియాంక గాంధీ, ఎంపీలు ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయాలని చేసిన శాంతియుత నిరసనగా నిరంకుశత్వంగా వ్యవహరిస్తూ అరెస్ట్ చేశారు. విద్యార్థుల నిరసన ప్రజాస్వామ్యంలో స్వతంత్ర ఉద్యమాన్ని,సత్యాగ్రహాన్ని తలపించింది శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు తిరగబడకుండా పోలీసులు కొడుతుంటే ఇంకా కొట్టండి అని గాంధేయవాది గా నిరసన తెలిపారు అనేక మంది విద్యార్థులకు గాయాలయ్యాయి.విద్యార్థుల లాఠీచార్జ్ పై కనీసం హోంమంత్రి సంఘీభావం తెలపలేదు.ఇప్పటికే ఛాత్రోంకి గుంజ్ పేరుతో దేశ వ్యాప్తంగా విద్యార్థులతో రాహుల్ గాంధీ గారు విద్యా వ్యవస్థ పై మాట్లాడుతు విద్యార్థుల గొంతు వినిపిస్తున్నారు. నరేంద్ర మోడీ ఇంటి ముందు శాంతియుత నిరసన చేస్తే అక్రమ అరెస్టులు చేశారు దానిపై నరేంద్ర మోడీ ఇంత వరకు మాట్లాడలేదు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీగా ప్రజాస్వామ్యానికి రక్ష కాంగ్రెస్ పార్టీ. లాఠీచార్జి కి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి గాయపడిన వారికి మంచి వైద్యం అందించాలి నీట్ పేపర్ లీకేజీ ఘటనలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి లీకేజీ కారణమైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి ధర్మేంద్ర ప్రధాన్ ను మోదీ ఎందుకు కాపాడుతున్నారు. నీట్ పేపర్ లీకేజీ పై పార్లమెంట్ లో చర్చించాలి.

# రాహుల్ గాంధీ అరెస్ట్ అత్యంత విచారకరం

## ఎమ్మెల్యే జీ. ఎస్. ఆర్



**జయశంకర్ భూపాలపల్లి.22:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమేనని అన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం, విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం బీజేపీ పాలనలో నిత్యకృత్యంగా మారిందని బుధవారం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, నిరంకుశ ధోరణితో వ్యవహరించడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు.దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని, ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

# ఘనంగా మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభం ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

## మాంగల్య షాపింగ్ మాల్ లో సినీనటి ఆశికా రంగనాథ్ సందడి



**కోదాడ, 22:** కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాంగల్య షాపింగ్ మాల్ ను స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కోదాడ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రజలకు అత్యాధునిక మోడల్స్, నాణ్యమైన వస్త్రాలు ఒకే చోట లభించేలా మాంగల్య షాపింగ్ మాల్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.?ఈ ప్రారంభోత్సవ వేడుకలకు ప్రముఖ సినీనటి ఆశికా రంగనాథ్ ప్రత్యేక అతిథిగా హాజరై సందడి చేశారు. మాల్‌లోని పలు విభాగాలను సందర్శించిన ఆశికా, నూతన వస్త్ర శ్రేణిని, డిజైన్‌లను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం వేదికపై పాటలకు సరదాగా స్టెప్పులు వేసి అక్కడున్న యువతలో ఎనలేని జోష్ నింపారు. సినీనటిని చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాల్ యాజమాన్యం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి, నటి ఆశికా రంగనాథ్‌కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, షాపింగ్ మాల్ నిర్వాహకులు కాసం నమాశివాయ, మల్లికార్జున్, కేదారి, శివ, నాని, అరుణ్ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460